MN 5 PAGE-GNT f:MN 5 PAGE-GNT 01/01/2001 11:12 Page 1



గుంటూరు వార్త

# అన్న ప్రసాద పథకమునకు రూ.1,00,116 లు విరాళం అందజేత

**పెదకాకాని, అక్టోబర్ 15. ప్రభాతవార్త :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నప్రసాద పథకమునకు పెదకాకాని గ్రామ పాతూరు వాస్తవ్యులు దేశబోయిన శివశంకరరావు ధర్మపత్ని



మంగమ్మ దంపతులు రూ. 1,00,116/లు విరాళముగా అందించినట్లు ఆలయ, ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పాలకమండలి చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శనము, ఆలయ అర్చకస్వాములు, వేదపండితులచే వేద ఆశీర్వచనము చేసిన తదుపరి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, దివ్య ప్రసాదము లడ్డు, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు ధూపాటి శివశంకరరావు, ఎక్స్ అఫీషియో సభ్యులు పేటేటి ధన మహేశ్వర ప్రసాదు, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహకారములు అందించవలసినదిగా భక్తులకు ఆలయ అధికారులు విజ్ఞప్తి చేసినారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు దేశమంతా ఏకతాటిపైకి రావాలి

### డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

→ 10



# గణపవరంలో భారీ అగ్నిప్రమాదం

**చిలకలూరిపేట, అక్టోబరు 15,ప్రభాతవార్త :** నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని శివ టెక్స్టైల్స్ లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ప్రాథమిక అంచనా ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం మంటలు వేగంగా వ్యాపించడంతో భారీ యంత్రాలు, పత్తి, దారపు కండలు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంతో పరిశ్రమలో భారీగా ఆస్తినష్టం సంభవించిందిసుమారు రూ.కోటి వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు.అగ్నిప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది.



# సాంకేతిక విప్లవ సారథి అబ్దుల్ కలాం

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు పొలిటికల్, అక్టోబర్ 15,ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే అత్యంత మహోన్నతమైన, కోట్లాది మంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఒక మహానాయకుడు భారతరత్న అబ్దుల్ కలాం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గురువారం స్థానిక తూర్పు కార్యాలయంలో ఆయన



చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేదరికం నుండి విజ్ఞాన శిఖరాల వరకు తన జీవితాన్ని మలుచుకున్నారని తెలిపారు. చిన్నతనంలో కుటుంబానికి ఆసరాగా ఉండటానికి ఉదయాన్నే పేపర్ బాయ్ గా కూడా పని చేశారని చెప్పారు. ఆశయం ఉంటే జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు పేదరికం అడ్డుకాకూడదని నిరూపించారన్నారు. మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన కలాం భారత క్షిపణి పితామహుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎల్వీ 3 రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. అగ్ని, పృథ్వీ వంటి శక్తివంతమైన క్షిపణులను తయారు చేసి భారత్‌ను రక్షణ రంగంలో ప్రపంచ దేశాల సరసన అగ్రస్థానంలో నిలబెట్టారని చెప్పారు. భారత రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించిన కలాం రాష్ట్రపతి భవన్ తలుపులను సామాన్య ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచారన్నారు. అందుకే ఆయనను అందరూ ప్రజా రాష్ట్రపతిగా పిలుచుకునే వారని చెప్పారు. దేశానికి నిజమైన ఆస్తి యువతచ విద్యార్థులేనని చెప్పే వారన్నారు. సూర్యుడిలా ప్రకాశించాలంటే, ముందు సూర్యుడిలా మండడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారన్నారు. అలాంటి మహనీయుని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## కనువిందు చేసిన లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణ

**పొన్నూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణ స్వామివారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవారి దేవాలయం గురువారం అమ్మ వారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకస్వామి మామిళ్ళపల్లి గురుమూర్తి అందుకు సంబంధించిన పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా



గురుమూర్తి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుంటే సకల సుఖాలు, సుభాలు కలుగుతాయన్నారు. లలితా సహస్రనామం, లలితా అష్టోత్తరం పఠించడం వల్ల మంచి జరుగుతుందని చెప్పారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ముందుకు పేర్లు నమోదు చేసుకున్న దాతల పేర్ల మీద గోత్రనామార్చన జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ మంతెన అనుపమ ఆదేశాల మేరకు హరిబాబు ఏర్పాట్లు చేశారు.

# భక్తిపారవశ్యాన్ని నింపిన పుష్పశయ అలంకరణ

-అమ్మవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు -భక్తుల రాకకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**పొన్నూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** గుంటూరు పట్టణంలోని ఆర్ అగ్రహారంలో కొలువై ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత కన్నుల పండువగా జరుగుతున్నాయి. ప్రతి నిత్యం అమ్మవారు వివిధ అలంకరణలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం రాత్రి అమ్మవారికి నిర్వహించిన పుష్పశయ అలంకరణ భక్తులలో భక్తి పారవశ్యాన్ని నింపింది. టన్నుల కొద్ది వివిధ రకాల పూలను తెచ్చి పూలమాలలుగా తయారు చేసి కనువిందు చేసే విధంగా అమ్మవారిని అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను రంగు రంగుల పూలతో కన్నులు మిరుమిట్లు గొలిపేవిధంగానూ, కనువిందు చేసే విధంగాను, భక్తులకు పూర్తిస్థాయిలో ఆధ్యాత్మికతను నింపేవిధంగా చేశారు. భక్తులు కూడా అలంకరణ చూడడానికి తమ రెండు కళ్ళు చాలవన్నట్లుగా తన్మయత్వాన్ని పొందారు. ప్రత్యేకాలంకరణను చూడడానికి గుంటూరు నలుమూలలనుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాదాల వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి నిడమానూరి



శ్రీనివాసరావు, కమిటి చైర్మన్ కోట శేషగిరి పర్యవేక్షణలో వివిధ దేవాలయాల నుంచి వచ్చిన కార్యనిర్వహణాధికారులు, సిబ్బంది, ఉత్సవ కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# కూటమి విజయానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలి

## తెలుగుదేశం పార్టీ నరసాపురం పార్లమెంట్ స్థానిక సంస్థ ఎన్నికల పరిశీలకులు, రాజ్యసభ సభ్యులు శ్రీ భాష్యం రామకృష్ణ

**గుంటూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త :** కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు శ్రీ భాష్యం రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి, ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ను భీమవరం నియోజకవర్గంలోని వారి స్వగృహంలో గురువారం రాజ్యసభ సభ్యులు శ్రీ భాష్యం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా, క్రమబద్ధంగా, విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. కూటమిలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయానికి అంకితభావంతో కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ కోరారు. నరసాపురం



పార్లమెంట్ పరిధిలో కూటమికి అత్యధిక విజయాలు సాధించే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలు, బూత్ స్థాయి సమన్వయం, నాయకులు,కార్యకర్తల బాధ్యతలు మరియు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

# ఎస్ఆర్ఎంను సందర్శించిన ఆస్ట్రేలియా బృందం

## వీసీ,రిజిస్ట్రార్లతో సమావేశమై పరస్పర సహకారంపై చర్చ

**మంగళగిరి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీ బృందం గురువారం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని



సందర్శించింది. మెల్బోర్న్ వర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఫ్రాంక్ వెటేరీ తో కూడిన ఆరుగురు సభ్యులు ఎస్ఆర్ఎం వర్సిటీని చేరుకుని ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ తో సమావేశమయ్యారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఐఆర్వోఎస్ డైరెక్టర్ లక్ష్మీనరసింహన్ వీరికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వర్సిటీ బోర్డు రూమ్లో సమావేశమైన ఇరు యూనివర్సిటీల ప్రతినిధులు గంట సేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. అకడమిక్, రీసెర్చ్, ఫ్యాకల్టీలకు శిక్షణ వంటి కీలక విషయాల్లో సహకారం అవసమని మెల్బోర్న్ యూనివర్సిటీ ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఫ్రాంక్ పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అవసరమైన అంతర్జాతీయ విద్యాబోధన, పరిశోధనల విషయంలో ఎస్ఆర్ఎం భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ సతీష్కుమార్ యూనివర్సిటీ ప్రగతిని పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, ఐఆర్వోఎస్ డైరెక్టర్ లక్ష్మీనరసింహన్, డీన్లు సీవీ టామి, డాక్టర్ విష్ణుపథ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో ప్రశాంత ఎన్నికల నిర్వహణ లక్ష్యం

## పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా,ఎస్పీ జగదీష్

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లాలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా



శుక్ల జిల్లా ఎస్పీ జగదీష్ అదహాళ్లి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్ కృత్తికా శుక్లా తెలిపారు.గురజాల, మాచర్ల, పెదకూర పాడు, చిలకలూరిపేట, వినుకొండ,పిడుగురాళ్ల, దాచేపల్లిలో మొదటి దశ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.కోర్టు కేసులు పెండింగులో ఉన్నందున నరసరావుపేట మున్సిపల్ ఎన్నికలు జరగడం లేదన్నారు.రెండవ దశలో నరసరావుపేటలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు జరిగే చోట్ల అధికారులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. పెదకూరపాడు పరిధిలో కొన్ని గ్రామాల్లో ఎన్నికలు ప్రస్తుతానికి లేవని వివరించారు.కోర్టు కేసులు పెండింగులో ఉన్న చోట్ల ఎన్నికలపై నవంబర్ 15 తర్వాత నిర్ణయం ఉంటుందని తెలిపారు.జోనల్ ,రూట్ అధికారులకు పూర్తి అధికారాలు ఇచ్చామని పేర్కొన్నారు.జిల్లా బోర్డర్లో ఉన్న అన్ని చెక్ పోస్టులలో ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారన్నారు.స్థానిక పోలీస్ అధికారులతోటి సమన్వయం చేసుకుంటూ వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ప్రతీ ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూస్తామని కలెక్టర్ కృత్తికా శుక్లా వివరించారు. జిల్లా ఎస్పి జగదీష్ అదహాళ్లి మాట్లాడుతూ ఎక్కడా కూడా లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.నేర చరిత్ర కలిగిన వారిని ముందస్తుగా బైండోవర్ చేశామని తెలిపారు. అల్లర్లు చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ జగదీష్ అదహాళ్లి హెచ్చరించారు.

# శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న నిర్మాత బండ్ల గణేష్

**తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్15 (ప్రభాతవార్త):** పట్టణంలోని బోసు రోడ్డులో వేంచేసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం శ్రీ ధనలక్ష్మి దేవి



అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సినీ నటుడు నిర్మాత బండ్ల గణేష్ శ్రీ వాసవీ అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండ్ల గణేష్ మాట్లాడుతూ,తెనాలికి చెందిన వక్కలగడ్డ గంగాధర్ తో నాకు చిరకాల పరిచయం ఉందని ,నాతో మాట్లాడుతున్నప్పుడు, ఈ గుడి గురించి అమ్మవారి గురించి చాలాసార్లు వివరించటం, వాసవి అమ్మవారు చాలా మహిమగల అమ్మవారిగా ప్రసిద్ధి చెందినట్లు తెలియజేశారు. తెనాలిలో దసరాఉత్సవాలు చాలా అంగరంగ వైభవంగా బ్రహ్మాండంగా చేస్తారని చాలామంది చెప్పడం జరిగిందని, ఇంతకు ముందు ఎప్పుడు తెనాలి రావడం జరగలేదని,ట్రైన్లో వెళ్తూ చూడటం తప్ప ఎంతో మంది కళాకారులు తెనాలి నుండి వచ్చినటువంటి మహామహులు సినిమా నటులు, కళాకారుల పట్టణంగా తెనాలి గురించి వినటం ఈ రోజున గంగాధర్ కోరిక మేరకు ఈ పట్టణం రావడం మిమల్ని కలవడం చాలా ఆనందమని ముఖ్యంగా అమ్మవారిని చూడగానే ఒక కోరిక కోరుకున్నానని తప్పకుండా అమ్మవారు నా కోరిక నెరవేరుస్తుందని నమ్మకం నాలో ఉందన్నారు. మరల దసరాకి కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి మొక్కు చెల్లించు కుంటాన న్నారు. అలాగే శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన మాజీ అధ్యక్షులు, దివంగత నూకల వేణు, ఈ దేవాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్టు,ఈ సందర్భంలో మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్ట కరమని,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. తదుపరి ఆలయంలో అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ గంగాధర్. జి విశ్వేశ్వరరావు,నూకల భాస్కర్,మద్దాళి శేషాచలం, కొణిజేటి శంకర్రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా 5వ







రోజు అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు ఆశీస్సులు అందించారు. సాయంత్రం ప్రతిరోజు జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీదేవీ శరన్నవరాత్రుల వైభవం పై శ్రీమాన్ గుడిమెళ్ళ కూర్మనాథన్ ప్రవచనం జరిగింది.స్థానిక అరండల్‌పేట శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయంలో మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీధనలక్ష్మీ దేవిగా భక్తులకు ఆశీస్సులు అందించారు.సామూహిక కుంకుమార్చనలు ,సాయంత్రం అమ్మవారి జపం ముత్తైదువులతో నిర్వహిస్తున్నారు.స్థానిక బ్రాడీపేటలో శంకరమందిరంలో శ్రీ మహాలక్ష్మిగా అమ్మవారు దర్శనమిచ్చారు.వేదమంత్రాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో కమలామంత్రం హోమం, చండిహోమం నిర్వహించారు.స్థానిక మల్లారెడ్డి నగర్‌లోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీలలితా త్రిపుర సుందరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.సాయంత్రం విశేషంగా కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సిద్దార్థనగర్ శ్రీ కనకమహాలక్ష్మీ మందిరంలో వ్యవస్థాపకులు ఘంటసాల విజయకుమార్ ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరి మాతగా అలంకరించి విశేష పూజలతో భక్తులు ఆశీస్సులు అందిస్తు న్నారు.సువాసినులతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

# అంతరాష్ట్ర డ్రగ్స్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి నిఘా

## ఇంటెలిజెన్స్ షేరింగ్‌కు నిర్ణయం

**మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల అక్రమ రవాణా,సరఫరా, విక్రయాలను సమర్థంగా అరికట్టడంతో పాటు అంతర్రాష్ట్ర డ్రగ్స్ నెట్‌వర్క్‌ను మూలస్థాయి నుంచే ఛేదించే దిశగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ పోలీసులు కీలక అడుగువేశారు. తమిళనాడు ఐజీపీ, క్రైమ్ బ్రాంచ్ ఏ ఎన్ టి ఎఫ్ ఏ శరవణ సుందర్, ఆంధ్రప్రదేశ్ ఈగల్ హెడ్ ఆకే. రవికృష్ణ, ఆధ్వర్యంలో మంగళగిరిలో తమిళనాడు ఏ ఎన్ టి ఎఫ్, ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంతర్రాష్ట్ర ఇంటెలిజెన్స్ సమాచార మార్పిడి, డ్రగ్స్ సరఫరా మార్గాలు, హాట్‌స్పాట్లు, సరిహద్దు ప్రాంతాలపై నిఘా, రైల్వే, రహదారి మార్గాల పర్యవేక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఉమ్మడి ఆపరేషన్లు, ఎన్ సి బి తో సమన్వయం, ఔషధాల దుర్వినియోగ నియంత్రణ, యువతలో నివారణ చర్యలు, డీఅడిక్షన్ రిహాబిలిటేషన్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఏపీ ఈగల్ పనితీరును ప్రశంసించిన తమిళనాడు ఐజిపి శరవణ సుందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఈగల్



వ్యవస్థ చాలా బాగా పనిచేస్తోందని, డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ అనుసరిస్తున్న , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఇంటెలిజెన్స్ ఆధారిత చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన జీరో టాలరెన్స్ విధానానికి అనుగుణంగా మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**గుంటూరు విద్య అక్టోబర్ 15 ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, గొప్ప ఉపాధ్యాయుడు డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ (ఉర్దూ) షేక్ నాగూర్ వలి , అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైన్స్, విద్య, జాతీయ అభివృద్ధి రంగాల్లో డాక్టర్ కలాం అందించిన అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుకోవాలన్నారు. అబ్దుల్ కలాం జీవిత విశేషాలను ఆయన వివరిస్తూడాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జన్మించారు. భారతదేశ క్షిపణి కార్యక్రమం అభివృద్ధిలో విశేష పాత్ర పోషించినందుకు ఆయనను మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు. నిరాడంబర జీవనం, క్రమశిక్షణ, నిరంతర కృషి, దేశభక్తి వంటి గొప్ప లక్షణాలతో ఆయన కోట్లాది మంది భారతీయులకు, ముఖ్యంగా విద్యార్థులకు, యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారు అని షేక్ నాగూర్ వలి పేర్కొన్నారు. డాక్టర్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత పెద్ద కలలు కనాలని, జ్ఞానాన్ని సంపాదించాలని, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని, తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన సందేశమిచ్చారని పేర్కొన్నారు. విద్యార్థులు తమ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులను గౌరవించాలని, తమ ప్రతిభను దేశాభివృద్ధికి వినియోగించాలని షేక్ నాగూర్ వలి సూచించారు.


**శ్రీ సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం.**
పేటసన్నెగండ్ల గ్రామం, కారంపూడి మండలం, పల్నాడు జిల్లా.

**బహిరంగ వేలం ప్రకటన**

పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, పేటసన్నెగండ్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు సర్వహక్కులు కలిగిన బ్లాక్ నెం.28లో ముగ్గురాయి క్వారీ కొట్టుకొను హక్కునకు ఉదయం గం.10.30ని.బహిరంగ వేలం పాటలు ది.30.10.2026వ తేదీన శ్రీ సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి వారి కొండ వద్ద ముగ్గురాయి క్వారీ భూమిని దేవాదాయశాఖాధికారుల సమక్షములో ది.2026-2027 నుండి 2027-2029వ సంవత్సరము వరకు అనగా 3సంవత్సరములకు ముగ్గురాయి కొట్టుకొనే హక్కునకు వేలం పాటలు జరుపబడును.

| వ.నెం. | పాట వివరము | బ్లాక్ నెం. | ప్లాట్లు | విస్తీర్ణం |
|---|---|---|---|---|
| 1 | ముగ్గురాయి కొట్టుకొను హక్కునకు | 28 | 1 | య.5-00సెంట్లు |

గుండాల శ్రీనివాసరావు,వ్యవస్థాపక ధర్మకర్త. సిహెచ్ శివనాగిరెడ్డి, కార్యనిర్వహణాధికారి.

16 PLD 6f.qxd:16 PLD 6.qxd 01/01/2001 10:30 Page 1



## శ్రీ లలితాత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**యడ్లపాడు, అక్టోబర్15,ప్రభాతవార్త :** ఘనంగా దసరా శరన్నవరాత్రులలో అయిదవ రోజులో భాగంగా గురువారం మండల పరిధిలోని వివిధ అమ్మవార్ల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవి ఉపాసకులకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం ఈమె. పంచాక్షరీ మహామంత్ర అధిష్టానదేవతగా లలితాత్రిపుర సుందరీని అరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈమె. చెరకుగడ, విల్లు, పాశాంకు శాలను ధరించిన రూపంలో, కుడివైపున లక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతీ దేవి సేవలు చేస్తూండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుండగా దారిద్య దు:ఖాలను తొలగించి, సకల ఐశ్వర్యాభిష్టాలను ఈమె సిద్దింపజేస్తుంది.ఉదయం నుండే అమ్మవారికి గణపతి పూజతో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు అఖండ స్దాపన,మండపారాధన, కలశస్దాపన, ఋుత్విక్కులకు దీక్షావస్త్ర సమర్పణ, అనంతరం మంత్రానుష్టానములు,పారాయణలు, ఏకాదశవార రుద్రాభిషేకములు, సూర్య నమస్కారములు నిర్వహించటం జరిగిందని,అనంతరం అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం నీరాజన మంత్రపుష్పములు, సువాసినీ పూజ అనంతరం తీర్ధప్రసాదముల వినియోగం నిర్వహి ంచ టం జరిగిందని అలయ పూజారులు తెలుపుతున్నారు.

## మిట్టపల్లి కళాశాలలో అంబరాన్నంటిన దసరా సంబరాలు



**యడ్లపాడు, అక్టోబర్15,ప్రభాతవార్త:**మండల పరిధి లోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో దసరా పండుగను పుర స్కరించుకొని గురువారం వివిధ సాంస్కృతిక కార్య క్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ కళారూపాలు, నృత్య ప్రదర్శనలతో సందడి చేయడంతో కళాశాల ప్రాంగణం పం డుగ వాతావరణాన్ని సంతరించుకుంది.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బతుకమ్మ, బొమ్మల కొ లువు,అమ్మవారి వివిధ అవతారాల ప్రదర్శన, క్లాసికల్ డ్యాన్స్,కోలాటం, రంగోలి, సోలో క్లాసికల్ డ్యాన్స్,ఫ్లాష్‌మాబ్‌తో పాటు పలు వినోదభరితమైన కార్యక్రమాలను ఉత్సా హంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ ఎంబివి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎం కిశోర్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ కా ర్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నగదు బహుమతులతో ప్రోత్స హించారు.ఈ కార్యక్రవ ంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ, మిట్టపల్లి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ ఎస్‌కె ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ డీన్ సిహెచ్ శ్రీనివాసరావు, ఏఓ డాక్టర్ కె సుధాకర్ బాబు, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి రాజకుమార్, వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## యడ్లపాడు మండలంలో పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

**18 పంచాయతీలకు రిజర్వేషన్ల ప్రకటన**

**ఆశావహుల్లో ఎన్నికల సందడి**



**యడ్లపాడు, అక్టోబర్15,ప్రభాతవార్త :**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి రిజర్వేషన్ల వివరాలను అధికారులు ప్రకటించారు.దీంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది.ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ ఖరారైందనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.పంచాయతీలవారీగా రిజర్వేషన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెంఘీజ్‌ఖాన్‌పేట- బీసీ, దింతెనపాడు-ఎస్సీ,యడ్లపాడు-బీసీ మహిళ, గుత్తావారిపాలెం- అన్‌రిజర్వ్‌డ్ మహిళ, జగ్గాపురం-ఎస్టీ,జాలాది-అన్ రిజర్వ్‌డ్ మహిళ, కారు చోల-అన్‌రిజర్వ్‌డ్, కొండవీడు-ఎస్సీ మహిళ,కోట-ఎస్సీ,కొత్తపాలెం-బీసీ మహిళ,లింగారావు పాలె ం-అన్‌రిజర్వ్‌డ్,మైదవోలు-ఎస్సీ మహిళ,సందెపూడి-అన్‌రిజర్వ్‌డ్ మహిళ, సొలస-అన్‌రిజ ర్వ్‌డ్ మహిళ,తిమ్మాపురం-అన్‌రిజర్వ్‌డ్, తుర్లపాడు-ఎస్సీ,ఉన్నవ-అన్‌రిజర్వ్‌డ్, వంకా యలపా డు-అన్‌రిజర్వ్‌డ్ మహిళ, రిజర్వేషన్లు ప్రకటించడంతో ఆయా గ్రామాల్లో సర్పంచ్ పదవులపై ఆశలు పెట్టుకు న్న నాయకులు తమ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. రిజర్వేషన్లకు అనుగుణ ంగా అభ్యర్థుల ఎంపిక, పార్టీల మద్దతు, గ్రామస్థాయి రాజకీయ సమీకరణాలపై చర్చలు సాగుతు న్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత గ్రామాల్లో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉంది.

## ఎన్నికల విధులకు పశువైద్యాధికారులు

**పశువులకు వైద్యం అందడంపై రైతుల ఆందోళన**



**యడ్లపాడు, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల మున్సిపాలిటీ ఎన్నికల విధులకు పశువైద్యాధికారులను నియమించడంపై రైతుల ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. పశువులకు సకాలంలో వైద్య సేవలు అందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం 2023 మార్గదర్శకాల ప్రకా రం పశువైద్యశాలల్లో పనిచేసే వైద్యులు, కాంపౌండర్లకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఉన్నప్పటికీ, ప్రస్తుతం వారిని ఎన్నికల విధులకు ని యమించడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రస్తుతం ఉన్న ఇద్దరు వైద్యు లను ఎన్నికల విధులలో తీసుకుంటున్నారని,నేడు వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితుల ప్ర భావంతో పశువులు వివిధ రకాల వ్యాధులు,అంటువ్యాధుల బారిన పడుతున్నాయని రైతులు చెబు తున్నారు. ఈ సమయంలో పశువైద్యాధికారులు అందుబాటులో లేకపోతే అత్యవసర వైద్య సేవలు పొందడం కష్టతరమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు అనారోగ్యం కలిగినప్పుడు సకాలంలో చికిత్స అందకపోతే నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.ఎన్నికల విధులు నిర్వహిస్తూనే పశువైద్య సేవలకు ఆటంకం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. పశువులకు అత్యవసర చికిత్స అందించేలా వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి, పశుసంపదకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయాధికారి జియావుద్దీన్



**గురజాల,అక్టోబరు 15ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయాదికారి సయ్యద్ జియావుద్దీన్ గురువారం స్థానిక సబ్‌జైలును సందర్శించారు. న్యాయాధికారి జైలులో ఉన్న ఖైదీలతో మాట్లాడుతూ అందరికీ న్యాయవాదులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. మీలో ఎవరికైనా న్యా యవాది లేకపోతే కోర్టు ద్వారా ఉచితంగా న్యాయవాదిని పొందవచ్చన్నారు. సకాలంలో భోజనం, వైద్యసదుపాయాలు అందుతున్నాయా అని తెలుసుకున్నారు. జైలులోవంటగది,స్టోర్ రూమ్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ప్రభుదాసు, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీడీపీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ

**కమిషనర్ శివన్నారాయణ**

**గురజాల, అక్టోబరు 15 ప్రభాతవార్త :** పట్టణంలోని దూబ చెరువు వద్ద గల శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి (సీడీపీవో) కార్యాలయం మొది అంతస్థులో మున్సిపల్ చైర్ పర్సన్, 23 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ స్వీకరించనున్నట్లు గురజాల నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జేసీ, అడిషనల్ ఎస్పీ



**గురజాల,అక్టోబరు 15ప్రభాతవార్త :** రానున్న ము న్సిపాలిటి ఎన్నికల నేపథ్యంలో గురజాల పట్ట ణంలోని పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌లను జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన, అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి గురువారం పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని పలు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లకు కల్పించాల్సి న వసతులపై సమీక్షించారు. అనంతరం ఎన్నికల సామాగ్రిని భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల రక్షణ ఏర్పాట్లను, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. రెవెన్యూ, పోలింగ్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజ యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, ఎస్‌డీపీవో ఉమామహేశ్వరరావు, సీఐ మురళి, ఎస్ఐ వినోద్, కమిషనర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**ఎమ్మెల్యే యరపతినేని**



**పిడుగురాళ్ల, అక్టోబరు15ప్రభాతవార్త :** యువత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతిలో ఆయన పాల్గొన్నారు. కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పేపర్‌బాయిగా పనిచేసిన కలాం రాష్ట్రపతిగా ఎదిగిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## హోంగార్డుల కుటుంబాలకు రూ.20 లక్షల ఆర్థిక సాయం

**అభినందించిన ఎస్పీ జగదీష్ అదవాళ్లి**



**నరసరావుపేట క్రైమ్, అక్టోబర్ 14,ప్రభాతవార్త::** తోటి సహోద్యోగుల కుటుంబాలకు అండగా నిలుస్తూ పల్నాడు జిల్లా హోంగార్డులు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.అనారోగ్యం, రోడ్డు ప్రమాదం కారణంగా మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు,పదవీ విరమణ పొందిన మరో హోంగార్డుకు ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా అందించి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా హోంగార్డుల సేవా స్ఫూర్తిని పల్నాడు జిల్లాఎస్పీ జగదీష్ అదవాళ్లి అభినందించారు. కార్యక్రమంలో ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.20 లక్షల విలువైన చెక్కులను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.శ్రీనివాసరావు 2025 డిసెంబర్ 18న అనారోగ్యంతో మృతి చెందాగా భార్య ఝాన్సీకి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. వీర ప్రతాప్ 2026 ఫిబ్రవరి 4న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన భార్య బి. మేరీకి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించారు.అశోక్ వర్ధన్ 2026 మార్చి 7న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన భార్య యశోదకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. పదవీ విరమణ పొందిన కృపానిధికి కూడా రూ.5 లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలోహోంగార్డు ఆర్ఐ ఎస్. కృష్ణ పాల్గొన్నారు.

## శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు



**కారంపూడి, అక్టోబర్15 ,ప్రభాతవార్త :** మండలంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.కారంపూడిలోని వీర్ల అంకాలమ్మ దేవాలయం,చెన్నకేశవ స్వామి దేవాలయం,షిరిడి సాయి మందిరం,సత్య సాయి మందిరం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం,శుద్ధ గుంతల కాలనీలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం లో దేవి నవరాత్రులుజరుగుతున్నాయి.అమ్మవారిని శ్రీలలితాత్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.దేవాలయాలకు వచ్చిన భక్తులకు ఆ యా దేవాలయాల అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు . దేవాలయాలలో కుంకుమ పూజలు అర్చనలు చేశారు . దేవాలయాలకు వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ఏర్పాట్లను చేశారు

**ఆదినారాయణ కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..**

స్థానిక సిపిఐ ఆదినారాయణ కాలనీలో దేవి నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి .గత ఐదు రోజులుగా మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజా కార్యక్రమాలు చేశారు .మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో వరలక్ష్మి,గాయత్రి ప్రమీల,మనీషా, ప్రమీల,పార్వతమ్మ,రాధా,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**నరసరావుపేటటౌన్, అక్టోబర్15,ప్రభాతవార్త:** నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల (ఎన్ఈసీ)లో భారత మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ విషయాన్ని ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ వి.వెంకటరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు,యాజమాన్య ప్రతినిధులు హాజరై డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ, డాక్టర్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిరంతర కృషి, దేశాభివృద్ధి పట్ల అంకితభావం వంటి ఆయన గొప్ప లక్షణాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు.శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా డాక్టర్ కలాం దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల రుణాలను మాఫీ చేయాలి

**..ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనిరాజు**



**రెంటచింతల, అక్టోబరు 15 (ప్రభాతవార్త) :**ఎల్నినో ప్రభావంతో వర్షాలు కరువై పంటలు ఎండిపో తున్న తరుణంలో కౌలు రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలని దేవాదాయ ధర్మాదాయ భూములను సాగు చేసుకుంటున్న సన్న చిన్న కారు రైతులకు వడ్డీలేని రుణాలు,ఇన్పుట్ సబ్సీడీ నష్టపరిహారం అందించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో గురువారం రెంటచింతల పురవీధుల్లో నిరశన ప్రదర్శన చేసి తహశీల్దార్ ఎం.దీప్తికి వినతిని అందచేశారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గని రాజు మాట్లాడుతూ పైర్లు సాగు చేయలేక ఒక వేళ సాగుచేసినా నిలువున ఎండిపోయిన పైర్లను చూసి ప్రభుత్వం స్పందించాలని కోరారు. ముందుగా కౌలు చెల్లించిన వారి వద్ద నుంచి డబ్బులను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ నిరశన కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పాశం గోపయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీను, ఈగయ్య,సాంబయ్య,కత్తి జ్యోనమ్మ, రాజబోయిన వెంకటేశ్వర్లు,ఆదిలక్ష్మి,వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు

## వశిష్ఠ కళాశాలలో పల్నాడు జిల్లా కబడ్డీ జట్ల ఎంపికలు



**రొంపిచర్ల, అక్టోబర్15,ప్రభాతవార్త:** వశిష్ఠ జూనియర్ కళాశాలలో పల్నాడు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 73వ సీనియర్ బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు.కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్, ప్రిన్సిపాల్ సూదా సురేష్ బాబు వివరాలు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సీనియర్ బాలురు, బాలికల ప్రాబబుల్స్ జట్లకు ఎంపిక చేశారు. వీరు అక్టోబర్ 17, 18, 19, 20 తేదీల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పల్నాడు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కొత్త తేజాకరణ్ తెలిపారు.పోటీల్లో వశిష్ఠ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై. సురేష్‌తో పాటు వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, డైరెక్టర్లు మద్దుల నరేష్ కుమార్, నర్రా శేషగిరి, సూదా సురేష్ బాబు,నల్లపాటి శ్రీకాంత్,భావిరిశెట్టి మదన రాజా,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది ఎంపికైన క్రీడాకారులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పల్నాడు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది ఆర్వో సుభాని



**క్రోసూరు, (పెదకూరపాడు అక్టోబర్ 15 ప్రభాతవార్త)** పెదకూరపాడు ఎంపీటీసీ, జడ్పిటిసి కి సంబ ంధి ంచిన రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయి ఎలక్షన్ కోడ్ అ మల్లోకి వచ్చిందని పెదకూరపాడు మండల సుభాని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీ సులు ,వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఎల క్షన్ కోడ్ అమల్లో ఉందని రాజకీయ నాయకుల ఫో టోలు చిత్రపటాలను తీసివేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధి కారులు సమన్వయంతో పనిచేయాలని సమయపాలన చూసుకో రాదన్నారు. గ్రామాలలో ఏ నాయ కులతో సత్సంబంధాలు కలిగి ఉండరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సాయి లీల, ఎస్సై సంధ్యారాణి వివిధ గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 30 మందిపై బైండోవర్ కేసులు

**ఎన్నికల వేళ గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు:సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం. రాంబాబు**



**సత్తెనపల్లి, అక్టోబర్15(ప్రభాత వార్త):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సత్తెనపల్లి రూరల్ మండల పరిధిలోని గ్రామాలకు చెందిన 30 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం. రాంబాబు తెలిపారు.బైండోవర్ చేసిన వ్యక్తులను తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలకు పాల్పడినా,శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిబంధనలను ఉల్లంఘించి అల్లర్లకు పాల్పడితే రూ.5 లక్షల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.గతంలో కేసులు నమోదైన వ్యక్తులు మళ్లీ గొడవలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసే చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాం టి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జరిగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం. రాంబాబు విజ్ఞప్తి చేశారు.

## ఎలక్షన్ సమయంలో ఎలాంటి అల్లర్లు గ్రామాలలో జరగరాదు



**క్రోసూరు( పెదకూరపాడు అక్టోబర్ 15 ప్రభాతవార్త)** పెదకూరపాడు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల కోడ్‌రావడంతో గ్రామాలలో ఎలాంటి అల్లరిలో జరగకుం డా బాధ్యత వహించాలని పెద్దలకు ఎస్సై సంధ్యారా ణి సూచించారు. గ్రామాలలో పీస్ కమిటీలు ఏర్పా టు చేస్తామని, కొందరిని ఎమ్మార్వో దగ్గర బైండ్ ఓ వర్ చేస్తామని ఎస్సై సంధ్యారాణి అన్నారు. యువ త చెడుదోవ పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాంటి వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇస్తున్నా మని ఆయన అన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్ జరగాలని అందుకు గ్రామాల వారీగా పెద్దలుగా ప్రతి ఒక్కరు సహకరించాలని పీస్ కమిటీలు బాధ్యత వహించి అధికా రులకు సహకరించాలని ఎస్సై కోరారు.

## గోళ్లమూడివారి వీధిలో మద్యం దుకాణం వద్దు

**ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వ్యాపారులు, స్థానికుల వినతి**



**సత్తెనపల్లి, అక్టోబర్15 (ప్రభాత వార్త):**పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని గోళ్లమూడివారి వీధిలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకో వాలని కోరుతూ ఆ ప్రాంత వ్యాపార వర్గాలు, స్థానిక ప్రజలు గురువారం సత్తెనపల్లి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోళ్లమూడివారి వీధిలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే వ్యాపారులు, వినియోగదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం దుకాణం కారణంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తడంతో పాటు తమ జీవనోపాధిపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.గతంలోనూ రెండుసార్లు మద్యం దుకాణం ఏర్పాటుకు ప్రయత్నాలు జరగగా, స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాయని తెలిపారు. అప్పట్లో ఈ విషయాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పష్టమైన హామీ ఇచ్చి అక్కడ మద్యం దుకాణం ఏర్పాటు కాకుండా చూశారని గుర్తుచేశా రు. అయితే, ఇటీవల మరోసారి మద్యం దుకాణం ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని, ఈ క్రమంలో వ్యాపార ప్రముఖుల పట్ల దురుసుగా వ్యవహరించినట్లు కూడా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ నేపథ్యంలో గోళ్లమూడివారి వీధిలో మద్యం దుకాణానికి అనుమతి లభించకుండా చూడాలని వినతిపత్రం ద్వారా కోరారు.వినతిపత్రంపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించినట్లు స్థానికులు తెలిపారు. తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించినందుకు ఆ ప్రాంత ప్రజలు, వ్యాపార వర్గాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లిపర నరసింహారావు, తెంటు బాలాజీ, మాడిశెట్టి చిన అప్పారావు, పోతుగంటి నరసింహారావు, సొలస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టం వచ్చిందని చదువు మానేయ కూడదు

**ట్రస్ట్ సభ్యులను అభినందించిన టౌన్ సీఐ సీహెచ్ ప్రభాకర్**



**సత్తెనపల్లి, అక్టోబర్15(ప్రభాతవార్త):**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేయకూడదని, విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని శేషగిరి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జీవీ శేషగిరి, సైదా అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 28వ వార్డుకు చెందిన తండ్రి లేని ఇద్దరు బాలికలు షర్మిల, ఫాతిమాలకు సైకిళ్లు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే.. సత్తెన పల్లి పట్టణానికి చెందిన షర్మిల, ఫాతిమా తమ తల్లితో కలిసి జీవిస్తున్నారు. వీరు స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏడో తరగతి వరకు చదువుకున్నారు. అయితే పాఠశాల దూరంగా ఉండటం, ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో చదువును కొనసాగించలేక బడికి వెళ్లడం మానేశారు.ఈ విషయం తెలుసుకున్న శేషగిరి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జీవీ శేషగిరి, సైదా స్పందించారు. బాలికలకు సైకిళ్లు కొనుగోలు చేసి, సత్తెనపల్లి టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. బాలికలు తిరిగి పాఠశాలకు వెళ్లి చదువును కొనసాగించేలా ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. కష్టాలు వచ్చాయని చదువును మధ్యలోనే వదిలేయకూడదని, విద్య మాత్రమే జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చే మార్గమని బాలికలకు సూచించారు. పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.బాలికల చదువుకు అండగా నిలిచి, వారు తిరిగి పాఠశాలకు వెళ్లేందుకు సహకరించిన శేషగిరి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను సత్తెనపల్లి టౌన్ సీఐ సీహెచ్ ప్రభాకర్ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మందికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

## శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో లలితా త్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం



**సత్తనపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త** శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆశ్రమంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందా రు.లలితా త్రిపుర సుందరి అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతో షాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి దర్శనంతో ఆశ్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనం



**సత్తెనపల్లి, (ప్రభాత వార్త):** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని సుం దరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చడంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెల కొంది. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపా రవశ్య ంలో మునిగిపోయారు.శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని భక్తులు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అమ్మవారి విశేష అలంకరణ భక్తులను ఆకట్టుకోగా, ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. అమ్మవారి దివ్యదర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది.

MN 8 PAGE-BPTfffg:MN 8 PAGE-BPTfff 01/01/2001 11:14 Page 1



బాపట్ల జిల్లా వార్త



## రేపల్లె మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ పావని ప్రియాంక

**రేపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ పావని ప్రియాంక గురువారం బాధ్యతలు స్వీకరించారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో పిల్లల వైద్యురాలిగా విధులను నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు మెడికల్ ఆఫీసర్‌గా విధులను నిర్వహించిన డాక్టర్ పృధ్వీగణేష్ ఇకపై జనరల్ సర్జన్ బాధ్యతలను నిర్వర్తిస్తారు. రేపల్లె మెడికల్ ఆఫీసర్‌గా నియమితులైన డాక్టర్ పావని ప్రియాంకకు వైద్యశాలలోని డాక్టర్లు, వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.



## రేపల్లె మండలంలో పంచాయతీల రిజర్వేషన్

**రేపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రేపల్లె మండలంలోని 28 పంచాయతీల సర్పంచ్,వార్డుల మెంబర్ల రిజర్వేషన్‌ను ఖరారు చేసినట్లు ఆర్డీవో బి.శ్రీదేవి గురువారం తెలిపారు. అరవపల్లి పంచాయతీ సర్పంచ్ పదవికి ఎస్సీ మహిళ,బేతపూడి పంచాయతీ బిసి మహిళ,బొందలగరువు బిసి మహిళ,చాట్రగడ్డ ఎస్సీ మహిళ,చెన్నుపల్లివారిపాలెం అన్ రిజర్వ్‌డ్ మహిళ,గుడ్డికాయలంక అన్ రిజర్వ్‌డ్ మహిళ,కైతేపల్లి ఎస్సీ మహిళ,కామరాజుగడ్డ నార్త్ బిసి,కామరాజుగడ్డ సౌత్ ఎస్సీ,కారుమూరు అన్ రిజర్వ్‌డ్,లంకెవానిదిబ్బ అన్ రిజర్వ్‌డ్ మహిళ,మోళ్ళగుంట అన్ రిజర్వ్‌డ్,మోర్లవారిపాలెం అన్ రిజర్వ్‌డ్,నల్లూరుపాలెం అన్ రిజర్వ్‌డ్,నల్లూరు నార్త్ బిసి,నల్లూరు సౌత్ అన్ రిజర్వ్‌డ్ మహిళ,పెనుమూడి అన్ రిజర్వ్‌డ్ మహిళ,పేటేరు బిసి మహిళ,పిరాట్లంక ఎస్సీ,పోటుమెరక అన్ రిజర్వ్‌డ్,రాజుకాల్వ అన్ రిజర్వ్‌డ్ మహిళ,సింగుపాలెం ఎస్సీ,తుమ్మల అన్ రిజర్వ్‌డ్,చోడాయపాలెం అన్ రిజర్వ్‌డ్,ఉప్పూడి ఎస్టీ,వడ్డివారిపాలెం బిసి,విశ్వేశ్వరం పంచాయతీ సర్పంచ్ పదవికి ఎస్సీ మహిళ పోటీ చేసే విధంగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు శ్రీదేవి వివరించారు. ఆయా పంచాయతీల్లోని వార్డుల వారీగా రిజర్వేషన్ నిర్ణయించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయాల పరిధిలో సమాచారాన్ని అందుబాటులో ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

## సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేక నిఘా : ఎస్పీ

**బాపట్ల, అక్టోబరు15, ప్రభాతవార్తప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం బాపట్లలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఎన్నికల భద్రత, శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు తరచూ సందర్శించాలన్నారు. గ్రామాలు, వార్డుల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, నాకాబందీ నిర్వహిస్తూ అనుమానితులపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సమయంలో గొడవలకు కారణమయ్యే పాత నేరస్థులు, రౌడీషీటర్లను ముందస్తుగా బైండోవర్ చేయాలని స్పష్టం చేశారు. పదేపదే నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అక్రమ రవాణాపై నిఘా**

ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, ఇతర ఉచితాలను అక్రమంగా తరలించకుండా సరిహద్దులు, చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఎస్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్ మొబైల్స్, షాడో బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాను అరికట్టేందుకు ఆపరేషన్ త్రిశూల్‌ను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. అవసరమైన సందర్భాల్లో పిట్ ఎన్డీపీఎస్ చట్టం కింద చర్యలు చేపట్టాలన్నారు. మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

**సాంకేతికతతో కేసుల పరిష్కారం**

నాట్‌గ్రిడ్ సీసీ కెమెరా 360 వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ల (ఎన్‌బీడబ్ల్యూ) అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, విద్వేషపూరిత పోస్టులు వ్యాప్తి చేసే వారిపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఫిర్యాదుల స్వీకరణ కోసం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ఎలక్షన్ సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# 16,17,18 తేదీలలో నామినేషన్ల స్వీకరణ



**రేపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ఈ నెల 16,17,18 తేదీలలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామని రేపల్లె మున్సిపల్ కమీషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రేపల్లె పురపాలక సంఘం కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పోటీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిం చేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి 9 కేంద్రాలలో నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1,2,3,4 వార్డుల అభ్యర్థులు,గాలివారి వీధి-1 సచి వాలయంలో 5,6,7,8 వార్డుల అభ్యర్థులు, ప్రకాశం మున్సిపల్ ప్రాధమికోన్నత పాఠశాలలో 9,10,11,12 వార్డుల అభ్యర్థులు, ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో13,14,15,16 వార్డుల అభ్యర్థులు,శ్రీ షిర్డీసాయి మున్సిపల్ పాఠశాలలో 17,18,19,20 వార్డుల అభ్యర్థులు,జవహర్ మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో 21,22,23,24 వార్డుల అభ్యర్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 25,26,27,28 వార్డుల అభ్యర్థులు,లాల్ బహదూర్ మున్సిపల్ ప్రాధమికోన్నత పాఠశాలలో 29,30,31,32 వార్డుల అభ్యర్థులు,ఉర్దూ మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో 33,34, 35,36 వార్డుల అభ్యర్థులు నామినేషన్లు అందజేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు కమీషనర్ సాంబశివరావు వివరించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధి వరకే అభ్యర్థుల ర్యాలీలు అనుమతిస్తామని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం లోపలకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో కలిపి ముగ్గురు వ్యక్తులను మాత్రమే అనుమతిస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా సాగేందుకు సంబంధిత ఎన్నికల నియమ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన కోరారు. ఈ నెల 19వ తేదీ నామినేషన్ పత్రాలను పరిశీలిస్తామని చెప్పారు. 21వ తేదీ నామినేషన్లను ఉపసంహరించేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. 28వ తేదీ ఎన్నికలు జరుగుతాయన్నారు. 30వ తేదీ ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

# రేపల్లె మున్సిపల్ ఎన్నికల్లో కూటమిదే విజయం : అన్నాబత్తుని విజయలక్ష్మి

**రేపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త :** రేపల్లె పురపాలక సంఘంలో పోటీచేసే కూటమి అభ్యర్థులనే విజయం వరిస్తుందని తెలుగుదేశం పార్టీ రేపల్లె



నియోజకవర్గ పరిశీలకురాలు అన్నాబత్తుని జయలక్ష్మి అన్నారు. గురువారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం,అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. కూటమి ప్రభుత్వం పక్షానే ఓటర్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు,రేపల్లె నియోజకవర్గ తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ పోటీకి ఎంపిక చేసే అభ్యర్థుల విజయానికి కూటమి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. రేపల్లె పురపాలక సంఘంలో జరిగిన అభివృద్ధిని ఓటర్ల దృష్టికి తీసుకువెళ్ళాలని ఆయన కోరారు. విజయవాడ దుర్గామల్లేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు జి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రేపల్లె పురపాలక సంఘంలోని 36 వార్డుల రిజర్వేషన్ వివరాలను వెల్లడించారు. ఎన్నికల నిర్వహణ,ఎన్నికల నిబంధనల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో కెడబ్ల్యూడి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు,రేపల్లె పట్టణ తెదేపా అధ్యక్షుడు మేకా రామకృష్ణ,గుర్రం మురహరిరావు,గూడవల్లి బాబూరావు,కుర్రా మహేష్,కుర్రా అవర్ణ,మేకా పూర్ణచంద్రరావు,కొండపల్లి వెంకటేశ్వరరావు,డొక్కు శ్రీనివాసరావు, డొక్కు రామకృష్ణ,జమీర్,షేక్ కరీముల్లా,సిహెచ్,నాగమల్లేశ్వరరావు,మానేపల్లి మల్లికార్జునరావు,పొన్నూరు గౌరీరామకుమారి,యరగళ్ళ ధర్మతేజ,నల్లూరి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాజలి గ్రామంలో ఘనంగా మహిళా కిసాన్ దివస్

**కర్లపాలెం. సెప్టెంబర్ 15. ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా సంవత్సరం 2026 సందర్భాన్ని పురస్కరించుకుని, కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఖిఆత్మఖి గుంటూరు వారి సౌజన్యంతో మహిళా రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన బాపట్ల జిల్లా రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్నినో (వర్షాభావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వివిధ పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు, తద్వారా సాగు ఖర్చు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అనంతరం, బాపట్ల ఉప్పునీటి పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా. పి. మధువాణి మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని, భూమిలో సేంద్రీయ కర్బనం పెంచడానికి పచ్చిరొట్ట పైర్లు సాగు చేస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచించారు. అలాగే ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె. అచ్యుత రాజు వివిధ పంటలను ఆశించే చీడపీడలు, వాటి నివారణ చర్యలతో పాటు ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, కషాయాల తయారీ కోసం మహిళా రైతులకు రుణాల అందజేస్తామని డి.ఆర్.డి.ఏ ఏపీఎం బి. శ్రీనివాసులు ప్రకటించగా, మండల వ్యవసాయ అధికారి ఎం. సుమంత్ కుమార్ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు అవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏఈఓ లు, వీఏఏ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళా రైతులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా మారిన స్థానిక సంస్థల రాజకీయం

## విబిన్న కథనాలతో అయోమయంలో ఆశావాహులు

**చెరుకుపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రారంభమైన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియతో మండలంలోని రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రేపల్లె నియోజకవర్గానికి పట్టుకొమ్మగా ఉన్న చెరుకుపల్లి మండలంలోని రాజకీయం ఆసక్తికరంగానే ఉంటుంది అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. బలమైన సామాజిక వర్గాలు, రాజకీయ చాణుక్యులు ఉన్న ఈ నియోజకవర్గంలో చెరుకుపల్లి మండలం మెజార్టీ నియోజకవర్గ అభ్యర్థి గెలుపు ఓటములను ప్రభావితం చేస్తుందన్నడానికి గత మూడు పర్యాయాలు జరిగిన ఎన్నికల ఫలితాలు నిదర్శనం. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో పలువురు ఆశావాహులు సర్పంచ్ ఎన్నికల్లో గెలిచి తమతమ సింహాసనాలు అధిష్టించాలని గత కొన్ని నెలలుగా ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా అనధికారిక ప్రకటనల మేరకు మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఆశావాహుల ఆలోచనలకు అందకుండా వదంతులు రావడంతో మండలంలో తీవ్ర రాజకీయ గందరగోళం నెలకొంది. ఒక్కొక్క చోట మాకంటే లేదు మాకే కేటాయించబడుతుందని ఓసి మరియు బిసి సామాజిక వర్గాల్లోని ఆశావాహులు బలమైన సంకేతాలను ఇప్పటికే ఏర్పరచుకున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షికంగా నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తింప చేయమని ఉన్నతాధికారులకు ఇచ్చిన సూచనలు మేరకు ఈ సమీకరణలు జరిగినట్లుగా తెలియవస్తుంది. ఈ నేపథ్యంలో కొందరి ఆశావాహుల ఆశలపై నీళ్ల చల్లినట్లుగా పరిస్థితి మారింది. ఇదిలా ఉంటే ఓటర్లలో మాత్రం ఇది సానుకూల సంకేతాలను సూచిస్తుంది. ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా చేసినట్లయితే గ్రామాల్లోని ప్రజలకు మేలైన ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభవం సైతం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే కొందరు ఆశావాహులు గ్రామ పంచాయతీలో రాబోవు కాలంలో మంచి లాభాపేక్షతో పనులు చేపట్టుకోవచ్చనే ప్రణాళికలను ఇప్పటికే రూపొందించుకున్న పరిస్థితులు సైతం నెలకొని ఉన్నాయి కాబట్టి. మరి ప్రభుత్వం నిబంధనల ప్రకారం కేటాయింపులు నిర్వహిస్తుందా....? లేక ఆశావాహుల ఆలోచనలకు అనుకూలమవుతుందా....? అని ఓటర్లు ఎదురుచూస్తున్నారు.

# జిల్లెళ్లమూడిలో వైభవంగా శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారి దర్శనం

**బాపట్ల, సెప్టెంబర్ 15. ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల జిల్లా జిల్లెళ్లమూడిలోని ప్రసిద్ధ విశ్వజనని అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాలు నేడు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దివ్య అలంకారంలో అభయమిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఉదయాన్నే ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అలంకరణలు చేపట్టి, అమ్మ జపం, గణపతి హోమం, చండీ హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. అమ్మవారి శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకారాన్ని కనులారా వీక్షించేందుకు బాపట్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.



# సమాచార హక్కు పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**నగరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని నగరం మండలం వ్యవసాయ శాఖ అధికారి వి. రమేష్ బాబు అన్నారు. గురువారం స్థానిక మండల పరిధిలో సమాచార హక్కు చట్టంపై



ప్రజలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలు ప్రభుత్వ శాఖల్లో జవాబు దారితనం, పారదర్శకత పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు తమకు కావలసిన సమాచారం స్పష్టంగా పేర్కొంటూ సంబంధిత ప్రభుత్వ సమాచార అధికారికి లిఖితపూర్వకంగా లేదా ఆన్లైన్ విధానం ద్వారా అయినా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ శాఖలకు వర్తించే దరఖాస్తు రుసుము 10 రూపాయలు కాగా రాష్ట్ర ప్రభుత్వం శాఖలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు వర్తిస్తాయని, దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందించాలని, సమాచారం అందించకపోయినా, అసంతృప్తికరమైన సమాధానం వచ్చిన మొదటి అప్పీలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

**కొల్లిపర, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొల్లిపర ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం మండలంలోని వల్లభా పురం, పిడపర్రు, మున్నంగి పోలింగ్ కేంద్రాలను తనిఖీచేసిన ఎస్ఐ ముఖాముఖీ కార్యక్రమాన్ని ప్రజలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హింసాత్మక, ఘర్షణలకు పాల్పడరాదని పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ ప్రసాద్ సూచించారు.



# అబ్దుల్ కలాం సేవలు అమోఘమైనవి

**కర్లపాలెం. సెప్టెంబర్15. ప్రభాతవార్త:** మిస్సైల్ మ్యాన్, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలు అమోఘమైనవని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఛైర్మన్ పటాన్ అహ్మద్ భాషా అన్నారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ పఠాన్ అహ్మద్ భాషా మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను, యువతకు ఆయన అందించిన స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. నిరాడంబర జీవితం, క్రమశిక్షణ, పట్టుదల, విద్య పట్ల అంకితభావంతో అబ్దుల్ కలాం దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాషా, పఠాన్ జుబేర్ ఖాన్, షేక్ జిలాని, షేక్ కలీం, నూరుల్లా, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి జిలానితో పాటు పలువురు పాల్గొన్నారు.



# కనువిందు చేస్తున్న అమ్మవారి అలంకరణలు

**కొల్లిపర, అక్టోబరు 15, ప్రభాతవార్త:** కొల్లిపర మండలంలో గురువారం వైభవంగా దేవీ శరన్నవరాత్రి వేడుకలు జరిగాయి. అమ్మ వారిని ఆయా రూపాలలో అలంకరించి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు పసుపు,కుంకుమతో పూజలు చేశారు. కొల్లిపర శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శ్రీ సంతానలక్ష్మీదేవిగా, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మీదేవిగా, కొల్లిపరలో శ్రీ దుర్గా అమ్మవారి ఆలయంలో శ్రీ ధనలక్ష్మీదేవిగా, తూములూరులో శ్రీ లక్ష్మీదేవిగా అలంకరించిన పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్రు, అన్నవరం, హనుమాన్‌పాలెం ,చివలూరు గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పసుపు,కుంకుమలతో భక్తులు పూజించారు.





# ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం

**కొల్లిపర, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలో 45 వేల 111 మంది ఓటర్లు



ఉన్నారు. పురుషులు 21,908 మంది, మహిళలు 23,203 మంది ఓటు హక్కు కలిగి ఉండగా ఎంపిటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలకు అవసరమైన 289 బ్యాలెట్ బాక్సులను అధికారులు సిద్ధం చేశారు. రాజకీయ రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను నిర్ణయించడంలో ఆయా పార్టీల నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఘనంగా ఏపీ ఇండిపెండెంట్ పాస్టర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ మాస సమావేశం

**తెనాలి మున్సిపాలిటీ, అక్టోబర్15, (ప్రభాతవార్త):** ఏపీ ఇండిపెండెట్ పాస్టర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అక్టోబర్ మాస సమావేశాన్ని గురువారం పట్టణంలోని చినరావూరు రైల్వే స్టేషన్ వద్ద గల జీసస్ గాస్పల్ చర్చి లో నిర్వహించారు. ఈ సమావేశానికి





40 మంది సేవకులు హాజరవ్వగా, ముఖ్య ప్రసంగికులుగా హోసన్న ప్రేయర్ మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ అన్న హాజరై వాక్య పరిచర్య చేశారు. సేవకుల ఐక్యత ఆత్మీయత సంఘాల బలోపేతం వంటి విషయాలపై ఆధ్యాత్మిక సందేశాన్ని అందజేశారు. ఫెడరేషన్ కమిటీ సభ్యులు బ్రదర్ సాల్మన్ అన్నను ఘనంగా సత్కరించారు. ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు రెవరెండ్ రావూరి విక్టర్ పాల్ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రారంభ ప్రార్ధన చేసి నడిపించారు. సేవకులను ఉద్దేశించి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కారుమూరి జకరయ్య మాట్లాడుతూ, పాస్టర్లకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెల్లడించారు. పాస్టర్లకు క్రైస్తవ సమాజానికి సంక్షేమ కార్యక్రమాలు అందించనున్నట్లు ఫెడరేషన్ సంకల్పించినట్లు చెప్పారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాస్టర్ రావూరి జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ, అక్టోబర్15, (ప్రభాతవార్త):** తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అబ్దుల్ కలాం జీవనవిధానం అయన ఆలోచన విధానాల గురించి అందరూ గుర్తించి మనం ఆచరించిన నాడే, ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వరమవుతామన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వేమూరి శేషగిరిరావు కలాం ఆశయాలు వారి గొప్పతనం గురించి కొనియాడారు, ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఖుద్దుస్, ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్, రావి చిన్ని, జొన్నదుల మహేష్, ఈదర వెంకట పూర్ణచంద్, పణిదపు దుర్గా, మల్లవరపు విజయ్, నలుకుర్తి విజయ్, రబ్బానీ, కల్లు రాజా మరియు పార్టీ సీనియర్ నాయకులు, అభిమానలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



MN 11PAGE-GNTvgg:MN 11PAGE-GNTv 01/01/2001 11:16 Page 1



# స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):** భారతదేశాన్ని శక్తివంతమైన, సమృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేసిన మహనీయుడు, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని స్వామి వివేకానంద చైతన్య భారతి సభ్యులు కొనియాడారు. గురువారం సత్తెనపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహం వద్ద స్వామి వివేకానంద



చైతన్య భారతి ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రతాపసింహ శాస్త్రీ.మాట్లాడుతూ.. క్షిపణులు, ఉపగ్రహాల రూపకల్పనలో విశేష కృషి చేసి భారతదేశాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేసిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం అని పేర్కొన్నారు. ఆయన జీవితం, దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం వంటి గొప్ప వ్యక్తిని గుంటూరు, మార్టూరులలో ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన అందించిన స్ఫూర్తి రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. న్యాయవాది విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో జన్మించి, స్వయంకృషి, పట్టుదలతో దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థానానికి ఎదిగిన డాక్టర్ కలాం జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. ఉన్నతమైన విలువలను ఆచరించి, నిరాడంబరమైన జీవనశైలితో దేశ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. సంస్థ సభ్యులు రఘునాథ శాస్త్రీ మాట్లాడుతూ.. యువత పెద్ద పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. లక్ష్యసాధనలో పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషి ఎంతో ముఖ్యమని అబ్దుల్ కలాం జీవితం మనకు తెలియజేస్తుందని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలతో పాటు ఆయన వ్యక్తిత్వం, ఉన్నత ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను ప్రస్తుత, భవిష్యత్ తరాలకు పరిచయం చేసి, వారిలో స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో డాక్టర్ జి. శ్రీధర్ అధ్యక్షతన సత్తెనపల్లిలో స్వామి వివేకానంద చైతన్య భారతి సంస్థను స్థాపించినట్లు వివరించారు. కార్యక్రమ ప్రారంభంలో సంస్థ సభ్యులు దేవరశెట్టి రవికుమార్, మాజీ సైనికుడు సుధాకర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన సభ్యులందరూ పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎం.వి. సుబ్బారెడ్డి, చలువాది సత్యనారాయణ, వేదాద్రి, తొమ్మండ్రు సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ సభ్యులు ఎం. రాంబాబు, ఆనంద్, సురేష్, ఏజీకేఎం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాపుగంటి రత్తయ్య, విశ్రాంత ప్రిన్సిపాల్ పి.డి. కోటేశ్వరరావు, సభ్యులు ఎం. కోటేశ్వరరావు, నరసింహారావు, గంగూరి వెంకట్రావు, కొల్లిపర నరసింహారావు, యెలినేడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవసరమైన మేరకే ఎరువులు వినియోగించాలి : వ్యవసాయ అధికారులు

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):** ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పెంచడంతోపాటు, రైతులకు పంటల అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) విధానంపై ఎరువుల డీలర్లు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. గురువారం సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సత్తెనపల్లి సబ్‌డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. రవిబాబు, మండల వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల విక్రయాలు నిర్వహిస్తున్న డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాల ఆధారంగా ఎరువుల సిఫారసులను తెలుసుకొని, పంటలకు అవసరమైన మేరకే ఎరువులను వినియోగించాలని సూచించారు. ఎరువులను సరైన మోతాదులో వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను నియంత్రించుకోవచ్చని తెలిపారు. అనవసరంగా ఎరువులు వినియోగించకుండా, పంట అవసరాలకు అనుగుణంగా వాటిని ఉపయోగించడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా రైతు ఐడీ లేదా ఆధార్ నంబర్ ఆధారంగా వివరాలను పరిశీలిస్తే, రైతు సాగు చేస్తున్న పంటల సమాచారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఆయా పంటలకు అవసరమైన ఎరువుల సిఫారసులను కూడా యాప్‌లో తెలుసుకోవచ్చన్నారు. రైతులు తమకు అవసరమైన ఎరువులను ఎంపిక చేసుకొని, కొనుగోలు చేయాలనుకుంటున్న డీలర్ వివరాలను నమోదు చేసుకోవచ్చని వివరించారు. యాప్‌లో వివరాలు నమోదు చేసిన అనంతరం రైతులు క్యూఆర్ కోడ్ రూపొందించుకోవచ్చని తెలిపారు. ఆ క్యూఆర్ కోడ్‌ను సంబంధిత ఎరువుల డీలర్‌కు చూపించడంతోపాటు, అవసరమైతే ఇతరులకు కూడా పంపించవచ్చన్నారు. డీలర్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాత రైతులు తమకు అవసరమైన ఎరువులను నగదు చెల్లించి కొనుగోలు చేయవచ్చని వివరించారు. ఎరువుల విక్రయ విధానాల్లో వస్తున్న మార్పులపై డీలర్లు పూర్తి అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, రైతులకు అవసరమైన ఎరువులను పారదర్శకంగా అందించాలని పేర్కొన్నారు. రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ విధానంపై అవగాహన కల్పించడంలో డీలర్లు సహకరించాలని కోరారు.

# అబ్దుల్ కలాం ఆశయాలు యువతకు ఆదర్శం

**సత్తెనపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు గురువారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన నాయకులు, ప్రముఖులతో కలిసి లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించి, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి, తన ప్రతిభ, పట్టుదల, నిరంతర కృషితో శాస్త్రవేత్తగా ఎదిగి, భారత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన కలాం జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, కలాం చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన నాయకులు, ప్రముఖులు పాల్గొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.

## గ్రామాల వారీగా సర్పంచ్ రిజర్వేషన్లు

**చిలకలూరిపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** చిలకలూరిపేట మండలం బొప్పూడి - జనరల్ మహిళ 12 వార్డులు, దండమూడి - ఎస్సీ మహిళ 8 వార్డులు, ఏడవల్లి - ఎస్సీ 10 వార్డులు, గంగన్నపాలెం - బీసీ 8 వార్డులు, గోపాలంపాలెం - జనరల్ మహిళ 10 వార్డులు, గొట్టిపాడు - ఎస్టీ 10 వార్డులు, గోవిందాపురం - జనరల్ 10 వార్డులు, కమ్మవారిపాలెం - ఎస్సీ మహిళ 8 వార్డులు, కట్టుబడి వారిపాలెం - జనరల్ మహిళ 10 వార్డులు, కావూరు - జనరల్ 12 వార్డులు, కొమటినేనివారిపాలెం - జనరల్ మహిళ 10 వార్డులు, కుక్కపల్లివారిపాలెం - జనరల్ 6 వార్డులు. లింగంగుంట్ల - జనరల్ 10 వార్డులు, మద్దిరాల- బీసీ మహిళ 8 వార్డులు, మనుకొండవారిపాలెం - జనరల్ 10 వార్డులు, మురికిపూడి - బీసీ 14 వార్డులు, మిట్టపాలెం బీసీ 14 వార్డులు , పోతవరం - జనరల్ 10 వార్డులు, రాజపేట - బీసీ మహిళ 8 వార్డులు, రామచంద్రాపురం - ఎస్సీ మహిళ 8 వార్డులు, తాతపూడి- ఎస్సీ 8 వార్డులు, వేలూరు- జనరల్ మహిళ 12 వార్డులు, పసుమర్రు - బీసీ మహిళ 14 వార్డులు.

# చిలకలూరిపేట మున్సిపల్ పీఠం పై ఉత్కంఠం

## చైర్‌పర్సన్ స్థానం టీడీపీకా? జనసేనకా?

**చిలకలూరిపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** చిలకలూరిపేట పురపాలక సంఘం చైర్మన్ పదవి మహిళా జనరల్‌కు రిజర్వ్ కావడంతో స్థానిక రాజకీయాల్లో ఒక్కసారిగా హైటెన్షన్ మొదలైంది. నామినేషన్ల దాఖలుకు ఇంకా కొద్ది గంటల సమయం మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, ప్రధాన పార్టీలు తమ చైర్‌పర్సన్ అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.




**మిత్రపక్షాల మధ్య దోబూచులాట.. చెక్కర్లు కొడుతున్న ఊహాగానాలు..**

పాలకపక్షమైన తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థి ఎంపికపై ముమ్మర కసరత్తు సాగిస్తుండగా, కూటమి పొత్తులో భాగంగా ఈ స్థానం జనసేనకు కేటాయించవచ్చనే ఊహాగానాలు నియోజకవర్గంలో జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 మున్సిపల్ చైర్మన్ స్థానాలను జనసేనకు కేటాయించాలనే ఆలోచన అధిష్ఠానం వద్ద ఉండటంతో, అందులో చిలకలూరిపేట కూడా ఉండే అవకాశముందనే చర్చ బలంగా సాగుతోంది.

**చరణ్ తేజ కుటుంబం వైపే చూపు.?**

ఒకవేళ చిలకలూరిపేట స్థానం జనసేన పార్టీకే దక్కితే, ఆ పార్టీ నేత మండలనేని చరణ్ తేజ కుటుంబం నుంచే మహిళా అభ్యర్థిని రంగంలోకి దించవచ్చనే ప్రచారం స్థానికంగా ఊపందుకుంది. ఈ సమీకరణాలపై టీడీపీలోని కొందరు నేతలు కూడా జనసేనకు అనుకూలంగా సంకేతాలు ఇస్తున్నట్లు సమాచారం. మరోవైపు టీడీపీ శ్రేణులు కూడా ఈ స్థానంపై గట్టి ఆశలే పెట్టుకోవడంతో, చివరకు సీటు టీడీపీ దక్కించుకుంటుందా లేక జనసేనకు దక్కుతుందా అనే సస్పెన్స్ మరికొద్ది గంటల్లో తేలనుంది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో పట్టణ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

# వీణా నాదలహరి

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శనివారం సాయంత్రం శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రామరాజు ఫౌండేషన్ మరియు రామరాజు ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో రామరాజు లక్ష్మీ శ్రీనివాస్ వీణా కచేరి జరుగుతుందని సంస్థ అధినేత రామరాజు శ్రీనివాస్ తెలిపారు.

## ఐసిఐసిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో మహిళా సలహాదారులు

**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** నారీశక్తి కింద 20% వేల మంది మహిళా సలహాదారుల నియామకానికి ఐసిఐసిఐ లైఫ్‌మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ ఐసిఐసిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎఫ్‌వై27 నాటికి 20% వేల మంది మహిళా సలహాదారులను నియమించనున్నట్లు ప్రకటించింది. నవరాత్రి సందర్భంగా "నారీశక్తి కార్యక్రమం కింద ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏజెన్సీ వ్యాపారంలో 45%వాటా మహిళలదే, 2026 సెప్టెంబర్ 30నాటికి 78 వేలకు పైగా మహిళా సలహాదారులు ఉన్నారు. చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమీష్ బ్యాంకర్ మాట్లాడుతూ ప్రతిభకు లింగభేదం లేదు బెంగళూరు కేరళ ముంబైలో మహిళా వాటా 50% దాటిందన్నారు. 47%మంది 10 ఏళ్లకు పైగా అనుబంధం కలిగి ఉండగా 500 మందికి పైగా ఎండిఆర్‌టి అర్హత సాధించారు.

## మరింత ఆధునికంగా ఏఐప్లస్ స్మార్ట్‌ఫోన్లు

**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** వినియోగదారుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉత్పత్తులను మెరుగుపరుస్తున్నట్లు ఏఐప్లస్ స్మార్ట్‌ఫోన్ ప్రకటించింది. సాఫ్ట్‌వేర్ నవీకరణలు, సాంకేతిక పరీక్షలు, సహాయ సేవలను బలోపేతం చేస్తోంది. నోవా 2 నియో 5జీ బ్యాటరీకి, నోవా 2 పవర్ 5జీ డిజైన్‌కు, నోవా 2 అల్ట్రా 5జీ కెమెరా, డిస్‌ప్లేకు ప్రశంసలు పొందాయని, కెమెరా స్థిరత్వం వంటి సూచనలపై లక్షిత అప్‌డేట్స్ ఇస్తున్నట్లు తెలిపింది. బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ ఆర్చి గొగోయ్ మాట్లాడుతూ, "అభిప్రాయాలను కార్యాచరణలోకి మార్చడమే లక్ష్యం" అన్నారు. ప్రాజెక్ట్ ఓపెన్ రివ్యూ కింద 1000కి పైగా దరఖాస్తులు వచ్చాయని, సేవా సమస్యలను 34 రోజుల్లో పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా శాంతి యుతంగా జరిగేలా చూసే బాధ్యత రాష్ట్ర ఎన్నికల సంఘందే

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు స్వేచ్ఛాయుత, శాంతి యుత, పారదర్శకంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ఎన్నికల సంఘానిదేనని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. అధికార యంత్రాంగం పక్షపాతంతో వ్యవహరిస్తుందనే అనుమానాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని రాజకీయ కోణంతో చూడకుండా వాస్తవాలను పరిశీలించి నిష్పక్షపాతంగా పరిష్కరించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. ఎన్నికల సంఘం గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది. ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా ఓటువేసే హక్కు ఉండే వాతావరణం ఉండేలా కృషిచేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## మహిళా రైతులతోనే వ్యవసాయ రంగానికి బలోపేతం

**పర్చూరు, అక్టోబర్15, ప్రభాతవార్త :** పర్చూరు మండలం కొల్లావారిపాలెంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం మహిళా కిసాన్ దివస్-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎ.లక్ష్మిముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మహిళా రైతుల పాత్ర ఎంతో కీలకమన్నారు. వ్యవసాయ పనుల్లో మహిళలు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

# ఆహార భద్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

### -రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు -విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

**పొన్నూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆహార భద్రతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ ఫుడ్ టెక్నాలజీ విభాగం, అసోసియేషన్ ఆఫ్ ఫుడ్ సైంటిస్ట్స్ అండ్ టెక్నాలజిస్ట్స్ గుంటూరు



చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వంటింట్లోనే ఆరోగ్యాలయం ఉంది....మన ఇంట్లో మన వంటను మనమే తయారు చేసుకోవాలి అని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారమే పునాది అని, మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యాన్ని, ఆలోచనా విధానాన్ని, జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుందన్నారు. బయట లభించే ఆహారంపై మాత్రమే ఆధారపడకుండా, ఇంట్లోనే పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తయారు చేసుకునే అలవాటును పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తిని పెంచడంతో పాటు, అందరికీ నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండేలా చూడటం అత్యంత అవసరమన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్యాకేజింగ్, ప్రాసెసింగ్, గ్రేడింగ్ వంటి ఆధునిక పద్ధతులతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులుగా అభివృద్ధి చేస్తే రైతులకు, ఆహార పరిశ్రమలకు అధిక ఆదాయం లభిస్తుందని వివరించారు. పంట చేతికి వచ్చిన తర్వాత చేపట్టే కోత అనంతరం ప్రక్రియలు ఎంతో కీలకమని, ఈ రంగంలో మరింత పరిశోధన, నూతన ఆవిష్కరణలు అవసరమని చెప్పారు. చిరు ధ్యాన్యాలతో రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసేందుకు విస్తృత అవకాశాలునానయని తెలిపారు. మిల్లెట్స్‌తో కొత్త తరహా వంటకాలను రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు తోడ్పడవచ్చని చెప్పారు. ఆహార రంగంలో చదువుతున్న విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, తమ పరిశోధనల ద్వారా రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని సూచించారు. మరో ముఖ్య అతిథి కేసీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కె.రవిచంద్ర మాట్లాడుతూ ఆహార పరిశ్రమలో వస్తున్న ఆధునిక మార్పులు, పరిశోధనల ప్రాధాన్యం, నూతన పారిశ్రామిక అవకాశాలు, ఆహార ఉత్పత్తుల నాణ్యత, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. విద్యార్థులు పరిశ్రమల నిపుణులతో మమేకమై ఆహార సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల స్థాపనకు అవసరమైన అవగాహన అందించారు. అనంతరం విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఫుడ్ టెక్నాలజీ విభాగం డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

### -క్రేన్ వక్కపొడి గ్రూప్స్ అధినేత గ్రంధి లక్ష్మీకాంతారావు

**పొన్నూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని క్రేన్ వక్కపొడి గ్రూప్స్ అధినేత గ్రంధి లక్ష్మీకాంతారావు సూచించారు. గుంటూరు ఆర్.అగ్రహారంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ వాసవీ మాతకు భక్తిభావంతో హితోధికంగా పూజాధికాలు నిర్వహిస్తే మనందరికీ మంచి శక్తిని, ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వాసవీమాత చరిత్రను మహిమలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



మనమందరం ఐకమత్యంతో అమ్మవారికి ఉత్సవాలు నిర్వహిస్తే అమ్మవారి కరుణాకటాక్షాలు పొందవచ్చున్నారు. ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలు భక్తులకు కనువిందు చేస్తున్నాయన్నారు. కమిటి సభ్యులు ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడంతోపాటు ఆధ్యాత్మికత ఉట్టిపడేవిధంగా నిర్వహిస్తుండడం శుభపరిణామమన్నారు. అనంతరం లక్ష్మీకాంతారావును కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటి చైర్మన్ కోట శేషగిరి, మిర్చియార్డు డైరెక్టర్ కొనకళ్ళ సత్యం, కొణిజేటి గోపి, బచ్చు యోగి, మామిడి సురేష్, బత్తులశేషగిరి, పెండేల నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం తగదు

### -పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలి -ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహిద్దాం -చేబ్రోలు మండల రిటర్నింగ్ అధికారి కోమలి పద్మ

పొన్నూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో ఏ అధికారి, సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని చేబ్రోలు మండల రిటర్నింగ్ అధికారి కోమలి పద్మ ఆదేశించారు. రిటర్నింగ్ అధికారిగా నియమితులైన తర్వాత తొలిసారిగా వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కళ్ళెం శ్రీనివాసశర్మ, ఎంపిడిఓ ఊహారాణి స్వాగతం పలికారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి, సిబ్బంది సమిష్టిగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. చేబ్రోలులోని సూర్యదేవర నరసయ్య కళాశాలను సందర్శించి అక్కడి పోలింగ్ కేంద్రాలను



ఆమె పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్, ఎంపిడిఓ, విఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులున్నారు.

## నాదెండ్ల మండలం - గ్రామాల వారీగా సర్పంచ్ రిజర్వేషన్లు

**చిలకలూరిపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** అమీన్‌సాహెబ్ పాలెం - జనరల్, అప్పాపురం - జనరల్, బుక్కాపురం - జనరల్ మహిళ, చందవరం - జనరల్ మహిళ, చిరుమామిళ్ల - ఎస్సీ మహిళ,ఎండుగుంపాలెం - ఎస్సీ మహిళ, గణపవరం - బీసీ మహిళ, గొరిజవోలు - జనరల్, ఇర్లపాడు - ఎస్సీ .జంగాలపల్లి - జనరల్ మహిళ.కనపర్రు - జనరల్ మహిళ, నాదెండ్ల - ఎస్సీ,సంక్రాంతిపాడు - జనరల్, సాతులూరు - బీసీ, తూబాడు - బీసీ మహిళ.

## గురు పూదోట అంతయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, కనపర్రు గ్రామానికి చెందిన ఫాదర్ గురు పూదోట అంతయ్య నిన్న స్వర్గస్తులయ్యారు, ఈరోజు గ్రామంలోని వారి స్వగృహం నందు ఉంచిన పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.

# లలితా త్రిపుర సుందరిదేవిగా అమ్మవారి దర్శనం

**పర్చూరు, అక్టోబర్15, ప్రభాతవార్త :** పర్చూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దివ్యస్వరూపంలో దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి వివిధ అలంకరణలు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుటుంబసభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. నవరాత్రి ఉత్సవాలు ఆలయంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి.

# చేతులు పరిశుభ్రతతో అంటువ్యాధులకు చెక్ : డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పిలుపు

**పర్చూరు, అక్టోబర్15, ప్రభాతవార్త :** ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ హ్యాండ్ వాష్ చేయడం ద్వారా సుమారు 50అంటువ్యాధులను నివారించవచ్చునని, సమాజంలో వ్యాపించే అనేక అంటువ్యాధులకు చేతుల అపరిశుభ్రతే ప్రధాన కారణమన్నారు. బ్యాక్టీరియా, వైరస్, ప్రోటోజోవా, ఫంగస్ వంటి ప్రమాదకర సూక్ష్మజీవులు చేతుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా భోజనం చేయడానికి ముందు, మల మూత్ర విసర్జనల అనంతరం ప్రతి ఒక్కరూ సబ్బు లేదా హ్యాండ్ వాష్‌తో ఏడు దశల శాస్త్రీయ పద్ధతిలో చేతులను శుభ్రం చేసుకోవాలని, చిన్నప్పటి నుంచే పిల్లలకు ఈ అలవాటును నేర్పించడం ద్వారా వారిని తరచూ వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే. నాగరాజా, గ్రామ పెద్దలు మువ్వ ఆంజనేయులు, పాలేరు శ్రీనివాసరావు, ఆసుపత్రి రోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కంభం మండలం సర్పంచుల రిజర్వేషన్లు

**కంభం, అక్టోబరు 15, ప్రభాతవార్త :** కంభం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు గురువారం రిజర్వేషన్లు కేటాయించారు. మండలంలోని మేజర్ పంచాయతీలైన కంభం సర్పంచ్ స్థానం బీసీ మహిళకు కేటాయించగా కందులాపురం మేజర్ పంచాయతీకి బిసి, తురిమెళ్ళ మేజర్ పంచాయతీకి జనరల్ మహిళ, చిన్న కంభం ఎస్సీ, పెద్దనల్లకాల్వ ఎస్సీ మహిళ, ఔరంగాబాద్ బీసీ, నర్సిరెడ్డిపల్లి బీసీ, హాజరత్ గూడెం బీసీ మహిళ, జంగం గుంట్ల జనరల్, రావిపాడు జనరల్, దర్గా జనరల్, ఎల్ కోట జనరల్ మహిళ, ఎర్రబాలెం జనరల్ మహిళ, లింగాపురం జనరల్ మహిళ కు కేటాయించారు. మండలంలోని 14 పంచాయతీలలో ఏడు పంచాయతీలు మహిళలకు కేటాయించడం పట్ల మహిళా మణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ వాసవికన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారు

**కంభం, అక్టోబరు 15, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పంచమి గురువారం ఉదయం 8 గంటలకు తీర్థపు బిందె గణపతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి 9 గంటలకు ఏర్పాటు చేసిన వెరైటీ బుర్రకథ భక్తులను అలరించింది.

## జడ్పిటీసి, ఎంపీపీ, ఎంపీటీసీల రిజర్వేషన్‌లు ఖరారు

**కొనకనమిట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త :** కొనకనమిట్ల మండల జడ్పిటిసి ఓసి జనరల్, ఎంపిపి ఎస్సీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 14 ఎంపిటీసీ స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్ ల వివరాలు.. గొట్లగట్టు ఎస్సీ, చింతగుంట్ల ఎస్సీ, సిద్ధవరం, మునగపాడు ఎస్సీ మహిళ, రేగుమానిపల్లి, చినారికట్ల బీసీ జనరల్, చినమనగుండం బీసీ మహిళ, కొనకనమిట్ల, నాగరాజుకుంట, పెదారికట్ల ఓసి జనరల్, ఏదురాళ్లపాడు, వాగుమడుగు, గరిమెన పెంట, కాట్రగుంట ఓసి మహిళలకు రిజర్వేషన్లు కేటాయించటం జరిగిందని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తెలిపారు.